ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 114 | శుక్రవారం 23 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## టాటా గ్రూప్ సేవల
# వేగం పెంచాలి

- సిఎం చంద్రబాబుతో టాటాసన్స్ ఛైర్మెన్ చంద్రశేఖరన్ భేటీ...
- విశాఖ టీసీఎస్, అమరావతి క్వాంటం వ్యాలీపై కీలక చర్చలు..
- కర్నూలులో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్రాజెక్ట్ పై చర్చ..
- టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేబట్టే పనుల్లో స్పీడ్ పెంచాలన్న సిఎం చంద్రబాబు..

**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, టాటా గ్రూప్ ప్రాజెక్టుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఈ దావోస్ పర్యటన అంశాన్ని చంద్రశేఖరన్ ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ పర్యటన అత్యంత కీలక వేదికగా మారిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ స్థాయిలో బ్రాండ్ చేయడానికి, కొత్త పాలసీలపై అంతర్జాతీయ మార్కెట్?లో సానుకూల స్పందనను అంచనా వేసుకోవడానికి ఈ పర్యటన ఎంతో దోహదం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. 2025 దావోస్ పర్యటనలో జరిగిన చర్చల ఫలితంగా ఇప్పటికే రూ. 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్

మిగతా 2లో




## బాబు హయామంతా...!
# క్రెడిట్ డ్రామా

- చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మగార్గం..
- భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఘనత మాది..
- రైతుల గురించి ఏ మాత్రం చిత్తశుద్ధి లేని బాబు..
- ఏ రాయి పెట్టి కొలవాలో కూడా తెలియని పెద్దమనిషి..
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైసిపి అధినేత జగన్..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
భూముల రీ సర్వే అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని

మిగతా 2లో

## ఐదేళ్ల విధ్వంసానికి
# జగన్‌కు
## క్రెడిట్ ఇవ్వాల్సిందే

జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి



**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంలోనే నీకు క్రెడిట్. అంటూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నా రన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రస్తావించారు. విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మోహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని

(మిగతా 2లో)

## బురదజల్లే ప్రయత్నాలు మానని మాజీ సిఎం
# జగన్



- క్రెడిట్ లేని వ్యక్తి..క్రెడిట్ చోరీ గురించి మాట్లాడడమా..
- ఇడి వద్ద విజయసాయి ఏం చెప్పాడో అన్న భయంతో విమర్శలు..
- మండిపడ్డ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
క్రెడిబిలిటీ లేని వ్యక్తి జగన్ అని, ఐదేళ్ల పాలనరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన క్రెడిట్ చోరీ అనటం విడ్డూరంగా ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. తన బురదను ఎదుటివారిపై వేసే ప్రయత్నాలు జగన్ ఇంకా మానట్లేదని దుయ్యబట్టారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. ఈడీ వద్దకు వెళ్లి ఏం చెప్పారో అన్న భయంతో జగన్ ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మద్యం కుంభకోణంలో ఈడీ వద్ద విజయసాయి తన పేరు ఎక్కడ చెప్పారో అనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతత కోల్పోయిన జగన్.. తన బాధను ప్రజల బాధగా చిత్రీకరిస్తూ.. ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. పాస్ పుస్తకాలపై రూ.700కోట్లు ఖర్చు పెట్టి తన బొమ్మలు వేసుకునే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. ప్రజల ఆస్తుల మీద తన బొమ్మలు వేసుకునే అధికారం జగన్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా దోపిడీకి తెరలేపింది జగన్ అని ధ్వజమెత్తారు. రీ సర్వేకి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సొంత బాబాయిని చంపిన వారిని తన పార్టీలో పెట్టుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు.



## జనసేనపై
## దుష్టశక్తుల
# దృష్టి

- పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన డిప్యూటి సిఎం పవన్..
- వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాల అన్వేషణ...
- రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం
- అప్రమత్తంగా ఉండాలని సూచన

**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు పవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు,

(మిగతా 2లో)



## ప్రజా సమస్యలను
## పార్లమెంట్‌లో
# లేవనెత్తండి

- ఎంపిలకు వైసిపి అధినేత జగన్ దిశానిర్దేశం..
- కూటమి చ్రేస్తున్న అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలి..
- అప్పులు చేయడంలో యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన..
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శ..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన సమస్యను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్ధ వంతంగా, ధైర్యంగా లేవనెత్తాలని పార్టీ ఎంపిలకు జగన్ సూచించారు.తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీలు హాజరు అయ్యారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఏపీలో రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగు- బలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు.. ఈ వర్గాలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం, అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం, ప్రజల హక్కులను కాల రాస్తున్న తీరును కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి.. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు.. అప్పులు చేయడంలో యథేచ్ఛగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు అని ఆరోపించారు. రాష్ట్రం భయంకరమైన రుణ భారంలో కూరుకుపోతుందన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అత్యంత

(మిగతా 2లో)

# ఆస్ట్రేలియా తరహాలో కట్టడి

- సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన..
- 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై నిషేధం అమలుకి ప్రయత్నం..
- సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ..



**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని, అందరి సమన్వయంతో చేస్తామని లోకేశ్ తెలిపారు.



## పవన్‌కళ్యాణ్
## ప్రత్యేక
# పూజలు

- కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్
- త్రికూటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**పల్నాడు (తెలుగోడు), జనవరి 22 :**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్దంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు.

(మిగతా 2లో)



గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

## గిడుగు రామమూర్తి 86వ వర్ధంతి

**గుత్తి (తెలుగోడు), జనవరి 22 :**
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబూబకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో తెలుగుభాషా వేత్త గిడుగు రామమూర్తి 86వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ మూర్తి చిత్రపటానికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు వాడుక భాషా ఉద్యమ పితా మహుడు , .గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని వీలును తెలియజెప్పిన మహనీయుడు అని కొనియాడారు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, చరిత్ర కారుడు, సంఘసంస్కర్త, హేతువాది అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్,వైస్ ప్రెసిడెంట్ షేక్షావలి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మినారాయణ రెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి, అస్సన్ అహమ్మద్, సుబూర్, శామ్యూల్, మద్దులేటి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములును కలిసిన గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి వినతి..**
**గుత్తి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 22 :**
పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని గుత్తి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన గుత్తి మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. దశాబ్దాలకాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వటంలో తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. కోర్టు వివాదాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు గద్దల మస్తానప్ప, గోవిందరాజులు, రమేష్, మహమ్మద్ రఫీ, చాంద్‌బాష, పెద్దయ్య, బాచి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

## బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 22 :**
గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో జరగనున్న బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆవిష్కరించారు. ఆలూరు లోని ఆయన స్వగృహం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమం నందు గుత్తి పామిడి మండలాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తొండపాడు రంగనాథ స్వామి ఆలయ ఈవో శోభ గ్రామ పెద్దలు చిన్న రెడ్డి యాదవ్ రంగస్వామి రెడ్డి యాదవ్ మద్దిలేటితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2వ తారీఖున రథోత్సవం కార్యక్రమం ఉన్నాయని కార్యక్రమానికి గుత్తి, పామిడి, పెద్దవడుగూరు , యాడికి మండలాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న హిందూ సంఘాల ప్రతినిధులు

## 19న సామ్రాట్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**గుత్తి (తెలుగోడు), జనవరి 22 :**
వచ్చే నెల 19వ తారీఖున నిర్వహించతలపెట్టిన చత్రపతి శివాజీ జయంతి వేడుకలను జయప్రదం చేద్దామని గుత్తి పట్టణానికి చెందిన పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. పట్టణ శివారులోని అమోఘ టీ స్టాల్ నందు జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా హిందూ బంధువులందరూ పాల్గొననున్నారు. మొదటి సమావేశం అనంతపూర్ రోడ్‌లోని అమోగ్ టీ కేఫ్‌లో గురువారం జరిగిందని, రెండవ సమావేశం 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు గుత్తి మెయిన్ బజాంలోని అమ్మవారిశాలలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంస్థలు మరియు కార్యకర్తలు పాల్గొని దిగ్విజం చేయాలని, హిందూ బంధుమిత్రులందరూ కలిసి అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలన

**డిపిఓ నాగరాజు నాయుడు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 22 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని గురువారం డిపిఓ నాగరాజు నాయుడు గురువారం పరిశీలించారు. రాయలచెరువు గ్రామంలోని సచివాలయాలలో తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో గ్రామంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వెయ్యాలని అవగాహన కలిగించాలని గ్రామంలో పరిశుభ్రంగా పాటించాలని ప్రజల నుండి ఎలాంటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పనులు వసూలు త్వరగా వసూలు చేయాలని సూచించారు. అనంతరం సర్పంచ్ తలారి అరుణకు స్వామిత్ర గ్రామంలో తిరుగుతున్నదా లేదా అని అడిగారు అలాగే గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీవో వీర రాజు. డిప్యూటిక్ ఎంపీడీవో శశికళ. కార్యదర్శి అరుణ్ కుమార్. సర్పంచ్ తలారి అరుణ. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రాయల చెరువు సచివాలయంలో సర్పంచ్ తలారి అరుణ. అధికారులు సిబ్బందితో మాట్లాడుతున్న డిపిఓ నాగరాజు నాయుడు .





చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకుంటున్న డిపిఓ నాగరాజు నాయుడు.

## ప్రజలే లేని ప్రజాభిప్రాయ సేకరణ

**యాడికి (తెలుగోడు), జనవరి 22 :**
యాడికి మండలం చందన గ్రామ పరిధిలోని సర్వే నం.728లో 5.0 హెక్టార్లలో మెస్సర్స్ కడియాల సత్యనారాయణ చేపట్టనున్న డోలమైట్, స్టేట్ టైట్ తవ్వకాల అనుమతి కోసం అధికారులు గురువారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. వాస్తవానికి యాడికి మండలం చందన గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామ సరిహద్దులలో నిర్వహించడం విచిత్రమైన పరిస్థితి. పోయి నాది పుల్ల మూర్తిది అన్నట్టుగా మైన్స్ తవ్వకాలు చందన పొలంలో ప్రజా సేకరణ క్రిష్టిపాడు గ్రామ సరిహద్దుల్లో ప్రతిపాదిత ప్రదేశంలో నిర్వహించడం వలన చందన దైవాలమడుగు తదితర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే ఉద్దేశంతో ఇక్కడ నిర్వహించిన నిర్వహిస్తున్నట్లు స్థానికులు చర్చించుకోవడం విశేషం. గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు కరవయ్యారు. మాట్లాడిన ఇద్దరు ముగ్గురు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. గతంలో గనులు యజమానులు తవ్వకాలకు అనుమతులు తీసుకునే సందర్భంలో గనుల యజమానులు చెప్పేదానికి, ఆ తర్వాత అమలు చేసేదానికి పొంతనే ఉండదని కొందరు రైతులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. సాయంత్రం దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రావడంపై గ్రామాల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పర్యావరణ స్వచ్ఛంద సేవకులు సదరు ప్రతిపాదిత కంపెనీకి అనుకూలంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయ డంపై కూడా స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయం సేకరణ కార్యక్రమం ఉందని గని సమీపంలో కిలోమీటర్ దూరంలో ఉన్న గ్రామం దైవాలమడుగు కానీ ఆ గ్రామంలో ప్రజలకు తెలియకుండా పోవడం విశేషం. ఈ కార్యక్రమంలో యాడికి మండల తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు. ఆర్ ఐ కిష్టప్ప. రెవెన్యూ సిబ్బంది. ఎన్జీవోలు పాల్గొన్నారు.



ప్రజా అభిప్రాయా సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు





ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎన్జీవోలు.



ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎన్జీవోలు.

## స్వచ్ఛ రథంపై గ్రామాల్లో అవగాహన కలిగించాలి

**ఎంపీడీవో వీర రాజు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 22 :**
యాడికి మండలంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేపట్టనున్న పొడి చెత్త సేకరణ కోసం పతి గ్రామంలో స్వచ్ఛ రథంపై అవగాహన కలిగించాలని సచివాలయ కార్యదర్శులకు ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు. గురువారం ఎంపీటీవో కార్యాలయంలో పంచాయితీ సచివాల కార్యదర్శిలతో సమావేశం నిర్వహించి త్వరలో పతి గ్రామంలో స్వచ్ఛ రథం వస్తుందని ప్రజలు పొడి చెత్త వేసి వాటికి తగట్టుగా వస్తువులు తీసుకోవచ్చని గ్రామంలో ప్రజలకు అవగాహన కలిగించాలని సిబ్బందికి ఎంపీడీవో వీర రాజు సూచించారు. గ్రామాలలో ఇంటి పన్ను కోలాయి పన్ను వసూలు చెయ్యాలని తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీడీవో శశికళ. పంచాయతీ. సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సచివాల సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వీర రాజు

## ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**గుత్తి (తెలుగోడు), జనవరి 22 :**
ఈనెల 14న జరగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గురువారం గుత్తిలో ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఊరికో బండి ఇంటికో మహిళ నినాదంతో వాడవాడలా ప్రచారం నిర్వహించారు. ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా గుత్తి మండల కేంద్రం లోని దాసరి కాలనీ, ఓ వీర కాలనీ, బిసి కాలనీ, సుందరయ్య కాలనీలలో విస్తృతంగా జండా ఆవిష్కరణలు నిర్వహించామని ఐద్వా గుత్తి మండల కార్యదర్శి రేణుక తెలిపారు. మహిళా హక్కులు సమానత్వం భద్రత జీవన హక్కుల కోసం ఐద్వా సాగిస్తున్న పోరాటాలకు ఈ మహాసభలు మరింత బలం చేకూర్చన ఉన్నాయని వారు తెలిపారు.

ఈ సందర్భంగా మండల కార్యదర్శి రేణుక మాట్లాడుతూ "ఊరికో బండి - ఇంటికో మహిళ" అనే నినాదంతో మహిళల ను ఐక్యంగా కదిలించే పిలుపునిచ్చాం. ప్రతి కాలనీ నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నామని, మహిళల సమస్యలపై దేశవ్యాప్తంగా జరిగే మహాసభలు మన జీవితాలతో నేరుగా సంబంధం కలిగి ఉన్నాయని వివరించారు. అలాగే అన్యాయాలపై పోరాటం, మహిళల హక్కుల పరిరక్షణ సామాజిక మార్పు లక్ష్యంగా ఐద్వా ముందుకు సాగుతుందని అందులో భాగంగా ప్రతి మహిళ చైతన్యంతో ముందుకు రావాలని, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయడమే లక్ష్యంగా మహిళలంతా ఐక్యంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఆయా కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో మండల కార్యదర్శి రేణుక,అధ్యక్షుని రేవతి, జయమ్మ, సావిత్రి, లక్ష్మీ, మల్లికా కాలనీవాసులు దాదాపుగా నాలుగు కాలనీల నుండి 50 మంది పాల్గొన్నారు.



వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఐద్వామహిళా సంఘం నాయకురాళ్లు



అగాపే ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

**యాడికి (తెలుగోడు), జనవరి 22 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో గురువారం వెన్నపూస రామాంజనేయులు రెడ్డి 3వ వర్ధంతి జ్ఞాపకార్థమై ఆయన భార్య వెన్నపూస నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులందరికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపీడీవో వీరరాజుపై డిపిఓ నాగరాజు నాయుడుకు ఫిర్యాదు ఇస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు

## ఎంపీడీవో తీరు విచారకరం

**ఎంపీడీవోకు ఎంఆర్‌పిఎస్ నేతల ఫిర్యాదు**

**యాడికి (తెలుగోడు), జనవరి 22 :**
యాడికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు , ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు, కాలువలు, నీటి సమస్యల మీద ఎంపీడీవో వీరాజునకు గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లగా ఆయన వ్యవహరించిన తీరు గర్హనీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. డిపిఓ వస్తున్నారని వినతి పత్రం తీసుకొని పక్కన పడేశారన్నారు. ఎంపీడీవోతో చేయి కలుపుతుంటే బయటికి పోండి అని ఎంపీడీవో వీరాజు అనుచితంగా ప్రవర్తించారని వాపోయారు. ఒక దళితుడై ఉండి సాటి దళితులకి మర్యాదనివ్వని వ్యక్తి వేరే వారికి ఎలా మర్యాదిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులు బాలు తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తమలాంటి వారిని కించపరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎంపీడీవో ప్రజలకు పని చేయడానికి ఉన్నారని ఆయన సమాజ సేవకుడని , అధికారులు, నాయకులకు భజన చేయడానికి కాదని అన్నారు.దీనిపై సోమవారం గ్రీవెన్స్‌లో ఎంపీడీవోపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేయనున్నన్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాత కుంట్ల బాలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 22 :**
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపైన,కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎల్లప్పుడూ ఉండాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ భగవంతున్ని కోరుకున్నారు. తిరుపతిలో రెండు రోజులుగా జరుగుతున్న మహిళా శిశు సంక్షేమం, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మహిళా ప్రజా ప్రతినిధుల కమిటీ సభ్యుల సమావేశానికి హాజరైన సందర్భంగా గురువారం పుట్టపర్తి ఎంఎల? శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు సహచర మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలసి ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

## అవుకు సమీకృత బాలుర వసతిగృహం సందర్శన

**అవుకు (తెలుగోడు), జనవరి 22 :**
అవుకు మండలంలోని సమీకృత బాలుర వసతిగృహమును ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి గురువారం సందర్శించారు వసతి గృహంలోని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని పరిసరాల్లో ఉన్న ట్యాపులను మరియు టాయిలెట్స్ ను రూములను పరిశీలించారు అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.





## నేడు శ్రీ సరస్వతి విద్యా మందిరంలో వసంత పంచమి వేడుకలు

*సామూహిక అక్షరాభ్యాసం ..*
*ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ ..*

**అమరాపురం (తెలుగోడు), జనవరి 22 :**
అమరాపురం శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శుక్రవారం ఉదయం 9.45 గంటలకు వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాలు స్థానిక ప్రధాన అర్చకులు హరీష్ భట్టాచార్యులు నిర్వహిస్తారన్నారు. అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరుకావల్సిన వారు పసుపు కుంకుమ, అగరవత్తులు, బియ్యం, ప్లేటు, పండ్లు, ఆకులు, వక్క, కొబ్బరికాయ పూలు తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నాటు కోళ్ల దొంగతనం కేసులో ఇద్దరి అరెస్ట్

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
బత్తలపల్లి గ్రామం వేల్పుమడుగు రోడ్డులోని నాటు కోళ్ల ఫామ్ యజమానిపై దాడి చేసి సుమారు 60 నాటు కోళ్లను దోచుకెళ్లిన కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 12 న బత్తలపల్లి పోలీస్ స్టేషన్?లో నమోదైన ఈ కేసును శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, కానిస్టేబుల్ సుదర్శన్ నాయుడు, పెద్దన్న, ధర్మవరం టూ టౌన్ కానిస్టేబుల్ రాజప్ప, ధర్మవరం సబ్ డివిజన్ క్యాట్ టీం కు చెందిన షాకీర్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముద్దాయి లైన సాకే రాజేష్ , సుశీల రెడ్డి కాలనీ, అనంతపురం టౌన్, దొమ్మర మురారి గంగప్ప , మైనారిటీ కాలనీ, రాప్తాడు మండలం, అనంతపురం జిల్లాకు చెందిన వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి బత్తలపల్లి, కనగానపల్లి, ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన వివిధ దొంగతనాల కేసులకు సంబంధించిన ఆస్తిని రికవరీ చేసి ఇద్దరినీ రిమాండ్?కు తరలించారు. కేసు ఛేదనలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## నేడు అగళి మండలం నుంచి 1795 ఇంటి పట్టాలు పంపిణీ

*తహసీల్దార్ సుబ్బారావు..*

**అగళి (తెలుగోడు), జనవరి 22 :**
విద్యాశాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మడకశిర జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమంలో ఆగళి మండలం నుంచి 1795 ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తతహసీల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర రావు తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా పట్టాలు అందిస్తామన్నారు. అర్హులు 11 గంటలకు మడకశిర చేరుకోవాలని సూచించారు

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**అగళి (తెలుగోడు), జనవరి 22 :**
మండల పరిధిలోని హుల్లేకెర గ్రామానికి భూమిక పురుగుల మందు సేవించి మృతి చెందిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఏఎస్ఐ శ్రీరాములు అందించిన వివరాల మేరకు అగళి మండలం హుల్లెకెర గ్రామానికి చెందిన రంగస్వామి 4వ కూతురు భూమిక(19) రెండేళ్లుగా టి బి వ్యాధితో బాధపడుతూ తుంకూర్ శ్రీ దేవి హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం సాయంత్రం పురుగులమందు గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే తుంకూర్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం చనిపోయింది. భూమిక తండ్రి రంగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ శ్రీరాములు తెలిపారు.



మృతి చెందిన భూమిక

# బాల్య వివాహ ముక్త్ భారత్ అందరి లక్ష్యం

### 18 ఏళ్లలోపు వివాహాలు చేయరాదు..
### ఎంపీడీవో జి. శ్రీనివాస్ రెడ్డి..

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 22 :**
శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం నల్లమాడలోని సాయిబాబా దేవాలయం, పాత మసీదు ప్రాంగణాల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞా, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ సమితి డీఈపీఓ మహేశ్వర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయకూడదని తెలిపారు. బాల్య వివాహాలు జరిగితే ఎదురయ్యే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, సామాజిక ప్రభావాలపై పండితులకు వివరించారు. బాల్య వివాహాల వల్ల




నల్లమాడ మసీదు ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



నల్లమాడ షిరిడి సాయిబాబా గుడి ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

తలెత్తే ఆరోగ్య సమస్యలు, విద్యకు కలిగే అంతరాయాలు, మానసిక ఒత్తిడులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణకు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంవో కార్యాలయం నుంచి ఓఆర్‌డబ్ల్యూ మేఘన, సూపర్వైజర్ ఎస్. సత్యవతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### ఆర్డీటి ఉమెన్స్ సెక్టార్ డైరెక్టర్ విశాలా ఫెర్రర్..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
వికలాంగులు తాము వికలాంగులం అనే భావనను పక్కనబెట్టి, ఆత్మస్థైర్యం, ధైర్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో సకలాంగులతో సమానంగా ఎదుగుతారని ఆర్డీటి ఉమెన్స్ సెక్టార్ డైరెక్టర్ విశాలా ఫెర్రర్ అన్నారు. గురువారం మండల కేంద్రం బత్తలపల్లిలోని ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల పరస్పర సహాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ బత్తలపల్లి రీజియన్ బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వికలాంగులకు లోటు శారీరకంగా మాత్రమే తప్ప, మేధస్సులో కాదు. సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే వారు ఏ రంగంలోనైనా అద్భుత విజయాలు సాధించగలరు అని తెలిపారు. ఆర్డీటి సహకారంతో ఇప్పటికే అనేక మంది వికలాంగులు ఆర్థికంగా,




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీటి ఉమెన్స్ సెక్టార్ డైరెక్టర్ విశాలా ఫెర్రర్



సమావేశానికి హాజరైన ఆర్డీటి సిబ్బంది, వికలాంగులు

సామాజికంగా బలపడుతూ స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ బ్యాంకును వికలాంగులే స్వయంగా నిర్వహించుకోవడం గర్వకారణమని, దీని ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు పొందుతూ చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆమె సూచించారు. వికలాంగులు సమూహంగా సంఘటితమై పరస్పర సహకారంతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె అన్నారు. అంతకు ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆర్డీటి వికలాంగుల శాఖ డైరెక్టర్ రఫిక్, రీజనల్ డైరెక్టర్ హనుమంతప్ప మాట్లాడుతూ, వికలాంగుల హక్కులు, ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, సమాజంలో వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించడమే ఆర్డీటి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వికలాంగులు దాదాపు 450 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పశుసంపద రక్షణకు బీమా పథకాలు ఎంతో దోహదం

### వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు ..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
పశుసంపదను కాపాడుకోవడంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు, గొర్రెల బీమా పథకాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ బీమా పథకాలను పాడి రైతులు, గొర్రెల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భాగంగా గురువారం మండలంలోని ముస్టూరు, రాఘవంపల్లి గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు అందించారు.

మొత్తం 67 సాధారణ చికిత్సలు, 45 గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించడంతో పాటు 8,450 గొర్రెలకు, 330 పశువులకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈ తరహా శిబిరాలు గ్రామస్థాయిలో నిర్వహించడం వల్ల రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని అధికారులు తెలిపారు. ఆరోగ్యవంతమైన పశుసంపదతో రైతుల ఆదాయం



పోస్టర్ల ద్వారా పశు, గొర్రెల బీమా పథకాన్ని వివరిస్తున్న పశు వైద్యాధికారులు

పెరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గరిశనపల్లి గ్రామంలో మరో పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి గుర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏహెచ?లు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ సందేశ యాత్ర విజయవంతం చేయండి

### సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి..

**అగళి (తెలుగోడు), జనవరి 22 :**
మహాత్మా గాంధీ సందేశ యాత్రను విజయవంతం చేయాలని అగళి కాంగ్రెస్ మండల కన్వీనర్ లోకేష్ హల్లికిర శివన్న తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీలలో మాజీ మంత్రి సీ డబ్ల్యూ సి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి చేపట్టబోయే ఈ సందేశ యాత్రను విజయవంతం చేయాలని వారు తెలిపారు. 28 తేదీ ఉదయం 9 గంటలకు నీలకంఠాపురం నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని రెండు గంటలకు మడకశిర సిద్ధార్థ స్కూల్‌లో సమావేశం ఉంటుందన్నారు. అదేవిధంగా బుల్లసముద్రం చేరిక రాత్రి బస ఉంటుందన్నారు. 29వ తేదీ ఉదయం 9 గంటలకు బుల్లసముద్రం నుండి పాదయాత్ర ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటలకు ధనాపురం క్రాస్ మీదుగా సాయంత్రం సేవా మందిరం చేరుకుంటుందన్నారు. అక్కడ రాత్రి బస ఉంటుందన్నారు. 30తేదీ ఉదయం 10 గంటలకు సేవ మందిర్ నుండి పాదయాత్ర ప్రారంభం ఉదయం 11:30 గంటలకు నుండి 12 గంటల మధ్య చర్చ్ రోడ్డు మీదుగా



మాట్లాడుతున్న సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి

హిందూపురం గాంధీ చౌక్ (ఐదు లాంతర్ల సర్కిల్ ) చేరుకున్నాక సభ ఉంటుందని తెలిపారు అగళి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుఅధిక సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు

## పాడిపశువుల వైద్యచికిత్సకు 1962 అంబులెన్సు సౌకర్యం

*వెటర్నరీ ఎ డి అమర్ ..*

**రొళ్ల (తెలుగోడు), జనవరి 22 :**
గ్రామాల్లో పాడిపశువుల చికిత్సలు నిర్వహించదానికి 1962 ప్రత్యేక అంబులెన్సు సౌకరాన్ని ఏర్పాటు చేసినట్లు వెటర్నరీ ఎ డి అమర్ తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో రెండు అంబులెన్సు లుండగా ఒక అంబులెన్సు 104 తరహాలో నియోజకవర్గంలోని ఐదు మండలలోని గ్రామాలకు వెళ్లి వైద్యాసేవలు అందిస్తుందన్నారు. మరొక అంబులెన్సు వాహనం పాడిపశువులకు అత్యవసర వైద్యాసేవలు అవసరమున్నా గ్రామాల నుంచి 1962 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ వస్తే ఆగ్రామాలకు వెళ్లి వైద్యాసేవలు




అందిస్తారన్నారు. ఆ అంబులెన్సు లో ఒక పశువైద్యాధికారి ఉంటారని ఈ సేవలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 350 అంబులెన్సు లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేష్ సిబ్బంది ఉన్నారు.



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

## కంది పంటలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన కంది పంట దిగుబడి అంచనా కోసం బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పంటకోత ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. ఏఎస్ డాక్టర్ లక్ష్మీనరసింహ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఓబులాపురం, రాఘవంపల్లి గ్రామాలలో ఈ ప్రయోగాలు చేపట్టారు. ఓబులాపురం గ్రామంలో సర్వే నెంబర్ 310-6లో రైతు చెన్నయ్య సాగు చేసిన కంది పొలంలో 10-10 మీటర్ల విస్తీర్ణంలో వీఏఏ చిగిచెర్ల నాగార్జున పంటకోత ప్రయోగం నిర్వహించారు. అలాగే రాఘవంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 30-2తో పాటు శ్రీనివాసులు సాగు చేసిన సర్వే నెంబర్ 22-1బి పొలంలో 10ఇ10 మీటర్ల విస్తీర్ణంలో వీఎస్ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ పంటకోత ప్రయోగాలను జిల్లా గణాంక శాఖ డివైఎస్ కృష్ణనాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ గణాంకాధికారి కెఎస్ లక్ష్మీనరసింహశర్మ, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మంజునాథ్, వీఏఏలు, వీఎస్‌లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

*మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు..*

**అగళి (తెలుగోడు), జనవరి 22 :**
ఆపదలో ఉన్న పేదలకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఆపన్న హస్తంలా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని హళ్ళికెర గ్రామానికి చెందిన ఈరకాటప్ప(73) దయాలసిస్ వ్యాధితో బాధపడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయం గ్రామ ప్రజల నుంచి తెలుసుకున్న మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఆయనకు అండగా నిలిచారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు తన సొంత కారులో గురువారం ఉదయం కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణానికి తీసుకెళ్ళి దాదాపు ఐదారు గంటల పాటు వైద్య సేవలు చేయించి తిరిగి స్వగ్రామానికి



ఈరకాటప్పను ఆస్పత్రి లోపలికి తీసుకెళ్తున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు

తీసుకువచ్చి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల దయతో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి వరించిందన్నారు. ఆ పదవి వల్లనే తనకు గుర్తింపు వచ్చిందన్నారు. ఈరోజు ఆపదలో ఉన్న పేదలకు సేవ చేసే భాగ్యం కల్పించారని అన్నారు. వారికి కృతజ్ఞుడనై ఉంటానని అన్నారు



పిఏబిఆర్ కుడి కాలువను సందర్శించి, అధికారులతో మాట్లాడుతున్న హరీష్ బాబు

## చెరువుల్లో నీరు నింపుదలపై కట్టుదిట్టమైన చర్యలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :**
ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చెరువుల నింపుదలపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. పీఏబీఆర్ కుడికలువ ద్వారా పరిధిలోని అన్ని చెరువులు నీటితో నింపాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఇన్‌చార్జ్ మంత్రి హరీష్ బాబు కుడ కాలువను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా నీటి ప్రవాహం, చెరువుల పరిస్థితిని పరిశీలించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, చెరువుల్లో నీరు నింపుదలలో ఎలాంటి అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు మాట్లాడుతూ, కుడికాలువ పరిధిలోని అన్ని చెరువులను తప్పకుండా నీటితో నింపుతామని మంత్రి హరీష్ బాబుకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో నాయకులు వెంకట చౌదరి, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

## హుల్లేకెరలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**అగళి (తెలుగోడు), జనవరి 22 :**
మండల పరిధిలోని హుల్లేకెర గ్రామం నందు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు హుల్లేకెర బజరంగీ ఫ్రెండ్స్ కప్ -2026 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకుల నేతృత్వంలో గెలుపొందిన క్రీడాజట్లకు మొదటి బహుమతిగా రూ. 40 వేలు మాజీ ఎంపీపీ కంబదపల్లి బసవరాజు, పి బ్యాడిగెర శ్రీధర్, భూతరాజు హుల్లేకెర, ద్వితీయ బహుమతిగా రూ. 20 వేలు హుల్లేకెర జి డి రంగనాథ్, దీపక్ సిఏ హుల్లేకెర, మూడవ బహుమతిగా రూ. 15 వేలు ఎంపీపీ రేణుక కామరాజ్ నగదుతోపాటు ట్రోఫీని అందించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ప్రవేశ రుసుం చెల్లించి టోర్నమెంట్లో పాల్గొనాలన్నారు. పూర్తి వివరాల కోసం హుల్లేకెర గ్రామ బజరంగీ బాయ్స్ క్రీడాకారులను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



## ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి..*
*మండల ప్రధాన కార్యదర్శి ఎన్. నాగరాజు..*
*సీనియర్ నాయకుడు గొల్ల మారనపల్లి రామచంద్ర యాదవ్*





**అమరాపురం (తెలుగోడు), జనవరి 22 :**
ఈనెల 23న మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర జూనియర్ కళాశాల ప్రాంగణంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకుడు గొల్ల మారనపల్లి ఈ. రామచంద్ర యాదవ పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరవుతారని కావున ప్రతి ఒక్క లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



తలారి అంజిని పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తలారి అంజికి టీడీపీ నేతల పరామర్శ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 22 :**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన టీడీపీ మండల యూనిట్ ఇన్?చార్జ్ తలారి అంజీ అనారోగ్యంతో ఆదోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, మేకడోన టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, బుట్టి నరసయ్య గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. తలారి అంజీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని వారు ఆకాంక్షించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు. పార్టీ ఎప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని వారు తెలిపారు.



## భూసేవ-భూధార్ దేశానికే ఆదర్శం

*వైసీపీ భూదాహం ప్రజలే శిక్షించారు..*
*దేవినేని ఉమామహేశ్వర రావు ..*

**విజయవాడ రూరల్ (తెలుగోడు), జనవరి 22 :**
దేశంలోనే తొలిసారిగా భూసేవ-భూధార్ కార్యక్రమాన్ని 2018లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడులో ప్రారంభించారని, అది భూ పరిపాలనలో సంస్కరణలకు నాంది పలికిన చారిత్రాత్మక అడుగని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ చేసినది భూయజ్ఞం కాదని, రైతుల భూములను స్వాహా చేసిన దోపిడీ పాలనని తీవ్రంగా విమర్శించారు. బ్రిటీష్ పాలకులు కూడా చేయలేని విధంగా భూములపై ప్రయోగాలు చేసి రైతులను అస్తవ్యస్తం చేసిన ఘనత వైసీపీదేనన్నారు. పట్టాదారు పాస్?బుక్స్?పై రాజముద్ర ఉండాలి తప్ప నేతల ఫొటోలు అవసరం లేదని, ఇది ప్రజల ఉద్ధరణేనా అని ఆయన ప్రశ్నించారు. భూ రికార్డులు, ఈ-కేవైసీ వివరాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే కూటమి ప్రభుత్వం పాస్?బుక్స్ పంపిణీ చేసిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రెవెన్యూ సమస్యలకు ముమ్మాటికీ వైసీపీ పాలనే కారణమని దేవినేని ఆరోపించారు. వైసీపీ భూదాహానికి ఒంటిమిట్ట మండలానికి చెందిన సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటన వాస్తవం కాదా అని నిలదీశారు. పేదల భూములను కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చివరకు వైసీపీకి ఉరితాడై, ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసిందని అన్నారు. భోగాపురం విషయంలో కూడా వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడి భంగపడ్డదని ఎద్దేవా చేశారు.
ఆధార్ కార్డు నెంబరు తొమ్మిది పన్నెండు అంకెలు, ఫోన్ నెంబరు పది తొమ్మిది అంకెల గందరగోళం సృష్టించగలిగింది వైసీపీ ప్రభుత్వమేనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మళ్లీ భూములు కొట్టేయాలనే ఉద్దేశంతోనే పాదయాత్రలంటూ మాట్లాడుతున్నారని, మరో మూడేళ్లు బెంగళూరు ప్యాలెస్?లోనే నిద్రపోవాల్సిందేనని దేవినేని ఉమామహేశ్వర రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## రైతులకు లాభాలు తెచ్చిన కూటమి ప్రభుత్వం

*రికార్డు స్థాయిలో మిర్చి, పామాయిల్ ధరలు..*
*మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..*



**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి మరియు పామాయిల్ పంటల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభదాయకంగా కొనసాగుతున్నాయని గౌరవ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత సంవత్సరం మిర్చి ధరలు తీవ్రంగా పడిపోవడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి మార్కెట్ జోక్య ధరను ప్రకటించి ధరను స్థిరీకరించిందని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టడం, అలాగే కూటమి ప్రభుత్వం తీసుకున్న సమయోచిత విధాన నిర్ణయాల ఫలితంగా ఈ ఏడాది మిర్చి ధరలు నిలకడగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు బాగుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వం మార్కెట్?లో జోక్యం చేసుకుంటుందని, అనవసరంగా మార్కెట్?ను గందరగోళానికి గురిచేసే విధానాలు కూటమి ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.
మిర్చి సాగు ముఖ్యంగా పల్నాడు, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు, బాపట్ల జిల్లాలలో విస్తృతంగా సాగుతోందని మంత్రి తెలిపారు. 2024--25లో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో సాగు జరగగా, 2025-26 ఖరీఫ్‌లో 2.67 లక్షల ఎకరాల్లో మిర్చి నాట్లు సాగుతున్నాయని చెప్పారు. ఈ సీజన్?లో సుమారు 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన మిర్చి ఉత్పత్తి లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డిజిటల్ గ్రీన్, Xుజ సంస్థల సహకారంతో మిర్చి నాణ్యత ప్రమాణాలు పెంచుతున్నామని తెలిపారు. గత సీజన్?లో కామన్ రకాలకు క్వింటాలుకు రూ.12,500, స్పెషల్ రకాలకు రూ.13,500 ధర లభించగా, ఈ ఏడాది ప్రస్తుతం రూ.15,000 నుంచి రూ.19,500 వరకు ధరలు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల కేవలం మిర్చి మాత్రమే కాకుండా అన్ని పంటలకు కూడా మెరుగైన ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.
రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, హెక్టారుకు సగటున 19.81 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెంపుదల లక్ష్యంగా ఆయిల్ ఎక్స్?ట్రాక్షన్ రేషియో (ాజు=)ను అనుసరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత 10 సంవత్సరాల్లో అత్యధిక సగటు ధరగా నమోదు అయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.18,128.48 లక్షల నిధులు విడుదల చేయగా, అందులో రూ.13,425.02 లక్షలు నేరుగా రైతులకు విడుదల చేయబడినవి. ఇప్పటివరకు 24,130 హెక్టార్లలో కొత్త ఆయిల్ పామ్ విస్తరణ సాధించామని పేర్కొన్నారు.

# ఆదోని జిల్లా సాధనకు 24న బంద్

**ఐదు నియోజకవర్గాల్లో బంద్‌కు పిలుపు..**
**మాధవరం ధర్నాకు భారీగా తరలిరావాలి..**
**మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 22 :**
ఆదోని ప్రత్యేక జిల్లా సాధన లక్ష్యంగా ఈ నెల 24వ తేదీన ఐదు నియోజకవర్గాల్లో నిర్వహించనున్న బంద్ కార్యక్రమాన్ని ప్రజలంతా కలిసి జయప్రదం చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధన అనేది ప్రజల ఆకాంక్ష అని, ఈ డిమాండ్?ను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 24వ తేదీన మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆదోని జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం కావాలంటే జిల్లా సాధన అత్యంత అవసరమని అన్నారు. ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని, ఆదోని జిల్లా సాధన జరిగే వరకు ఉద్యమాన్ని విరమించబోమని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీ రాజకీయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 22 :**
దేశంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజలను మతాల పేరుతో విభజిస్తూ తన రాజకీయ ప్రయోజనాలను సాధించుకుంటోందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం మతాన్ని ఆయుధంగా మార్చి దేశ ప్రజలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో దళితులు, పేదలు, అణగారిన వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం దుర్మార్గమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కలెక్టర్ డి. గౌడ్ దేశాయ్



సమావేశానికి హాజరైన సీపీఎం నాయకులు

ప్రజాసంక్షేమ పథకాలకు కోతలు విధించి, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తున్నారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు అమాంతంగా పెరిగాయని, అదే సమయంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, ప్రజలను మత మత్తులో ముంచి అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలు వంటి కీలక అంశాలపై మాట్లాడకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో సీపీఎం కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ అప్రమత్తమై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలను ఏకం చేసి మతోన్మాద రాజకీయాలకు గట్టి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ నాయకులు శ్రీనివాసులు, హనుమంతు, దేవదాసు, రాజు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 4వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**వేగంగా అడుగులు..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 22 :**
పెద్దకడబూరు గ్రామంలోని నాల్గో వార్డులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ చర్యలు ప్రారంభించింది. గురువారం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సాయితేజ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి నుంచి



పైపులైన్ పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి సాయితేజ



నాలుగో వార్డులో కొత్తగా పైపులైన్ పనులు జరుగుతున్న దృశ్యం

కొత్త పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కాలనీలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పైపులైన్ పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి సాయితేజ మాట్లాడుతూ పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వుల్లూరి గంగాధర్

**విజయవాడ (తెలుగోడు), జనవరి 22 :**
భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ ు చేతులమీదుగా రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర పతాధికారులను రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భాజపా సీనియర్ నేత మాజీ మీడియా కన్వీనర్ వుల్లూరి గంగాధర్ ను ప్రకటించారు. గంగాధర్ గతంలో 2013 నుండి పార్టీలో కీలకంగా వ్యవరిస్తూ మీడియా కన్వీనర్ గా, దక్షిణ మధ్యరైల్వే ప్రజా సౌకర్యల మెంబెర? గా పనిచేసారు అంతే గాక ఇతర దేశాలలో ఇబ్బంది పడుతున్న భారతీయులకు చాలా విషయాల్లో పరిస్కారం చూపుతూ చాలా చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ గారు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్మ జీ గారు మరియూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన వారికి సదా పార్టీ సేవలో నిమగ్నం అవుతానని ఎస్సీ మోర్చా కు అత్యధిక సంఖ్యలో పార్టీ సభ్యులు గా చేర్చి 2029 వరకూ రాష్ట్రంలో స్వాతః గా భాజపా అధికారం కొరకు పాటుపడతానని గంగాధర్ (నాని ) తెలిపారు.

## మోకాళ్ల యాత్ర చేసినా జగన్ అధికారంలోకి రాలేడు


*టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ..*

**విజయవాడ రూరల్ (తెలుగోడు), జనవరి 22 :**
వైసిపి అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజల కోసం కాకుండా కేవలం అధికార కాంక్షతోనే జగన్ వ్యవహరిస్తున్నారని, “పాదయాత్ర కాదు, మోకాళ్ల యాత్ర చేసినా అధికారంలోకి రాలేడు” అంటూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉండగానే పాదయాత్ర చేస్తానని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ నేతలతో సమావేశాలకు కూడా జగన్?కు ఏడాదిన్నర సమయం కావాలంటూ ఎద్దేవా చేశారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ‘బటన్ నొక్కాడు’ అనే ప్రచారానికే పరిమితమైందని, అలాంటి నాయకుడు మళ్లీ రాకూడదని ప్రజలు బలంగా కోరుకున్నారని చెప్పారు. అందుకే గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే వైసీపీ పరిమితమైందని గుర్తు చేశారు.
సంక్షేమ పథకాల విషయానికొస్తే, వైసీపీ పాలనలో ‘అమ్మ ఒడి’ పేరుతో ఇంట్లో ఒక పిల్లవాడికే డబ్బులు వేసిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం తో సహాయం అందిస్తున్నారని చెప్పారు. ‘సూపర్ సిక్స్’ను సూపర్ హిట్ చేసిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు.
పౌరాణిక ఉపమానంతో మాట్లాడుతూ, ఆనాటి భారతంలో అభిమన్యుడికి పద్మవ్యూహంలోకి వెళ్లడం మాత్రమే తెలుసునని, ఛేదించడం తెలియదని అన్నారు. అయితే నేటి అభిమన్యుడు నారా లోకేష్ పద్మవ్యూహాన్ని ఛేదించడమే కాకుండా తిరిగి బయటకు రావడం కూడా తెలుసన?ని వ్యాఖ్యానించారు. అందుకే ప్రస్తుతం అనేక మంది వైసీపీ నేతలు భయపడుతున్నారని చెప్పారు. చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని, ఆయన తర్వాత ప్రజలు నారా లోకేష్‌కే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

# రీ సర్వేను 2018లోనే ప్రారంభించిన టీడీపీ ప్రభుత్వం

**జగన్ రెడ్డిది క్రిమినల్ క్రెడిట్ చోరీ ప్రయత్నం ..**
**ప్రజల ఆస్తులను భక్షించిన జగనన్న భూరక్ష పథకం..**
**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో 22ఎను దుర్వినియోగం ..**
**చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపడని జగన్ రెడ్డి ..**
**కొత్త పాస్ పుస్తకంలో 15 రకాల భద్రతాపరమైన అంశాలు ..**
**రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ..**

**అమరావతి (తెలుగోడు), జనవరి 22 :**
అబద్ధాలను అలవాటుగా చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషం కక్కారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వేను 2018లోనే జగ్గయ్య పేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్ కు లేదన్నారు. చంద్రబాబు కాలిగోటి కూడా జగన్ సరిపోడన్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను పూర్తిగా తప్పుల తడకగా నిర్వహించిందని, అందుకే ప్రజలు రీ సర్వే పై తమ ప్రభుత్వానికి 2.7 లక్షల ఫిర్యాదులు చేశారని చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని ప్రజల భూములను భక్షించేందుకు వీలుగా రీ సర్వేను నీరు కార్చారన్నారు. అందువల్లే గత ప్రభుత్వ రెవెన్యూ పాపాలపై 70 శాతం ప్రజల నుండి తమకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలకు భూములు అమ్మనివారని బెదిరించేందుకు ఆ భూములన్నీ 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో భూ సంస్కరణలను అమలు చేస్తోందని, రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి 22ఎ భూములను చాలా వరకు నిషేధిత జాబితా నుండి తొలగించిందని చెప్పారు.
చంద్రబాబు 8 పదుల వయస్సులోనూ ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నారని, ఇప్పుడు కూడా దావోస్ లో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అదీ ఆయన క్రెడిట్ అని అన్నారు. అయితే గులకరాయి, కోడి కత్తి, బాబాయి గొడ్డలి లాంటివి జగన్ రెడ్డి క్రెడిట్ అని, ఆ క్రెడిట్ తమకు అస్సలు అక్కర్లేదని అన్నారు. తమకు అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజం కోసం పనిచేయడమే తమ నాయకుని లక్ష్యమని అన్నారు.
జగన్ రెడ్డి తన ప్రచార పిచ్చి కోసం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై తన బొమ్మలు ముద్రించుకునేందుకు 700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసారని అన్నారు. ప్రజా ధనాన్ని సొంత ప్రచారం



కోసం ఖర్చు చేసే అధికారం జగన్ కు ఎక్కడదని ప్రశ్నించారు. పాస్ పుస్తకాలను కూడా తప్పుల తడకగా ప్రచురించారని, తన బొమ్మ, భూమికి సంబంధించిన ఒకటి రెండు వివరాలు తప్ప ఏ ఒక్కటీ అందులో సరిగ్గా లేదని అన్నారు. తాము రాజముద్రతో పాస్ పుస్తకం ఇచ్చామని, అందులో దాదాపు 15కు పైగా భద్రతా అంశాలను జోడించి ఇచ్చామని చెప్పారు.
అర్బన్ ప్రాంతంలో భూముల విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉన్న చోట రేట్ల పెంపుదలపై కసరత్తు చేస్తున్నామని, ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.



గాయపడిన సంజీవ్

## బొలెరో పైనుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 22 :**
మండల పరిధిలోని కొసనాపల్లె సమీపంలో బులోరా వాహనం నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కొర్రపాడు గ్రామానికి చెందిన సంజీవ్ (45) ముద్దనూరు థర్మల్ కేంద్రం రహదారిలో ఉన్న కోసినేపల్లి గ్రామంలో గొర్రెలు కొనుగోలు చేసి, సొంత గ్రామమైన కొర్రపాడుకు బులోరా వాహనంలో తీసుకువెళ్తుండగా కొసినేపల్లి గ్రామం లో రహదారి పైన ఉన్న ఇనుప రాడ్ తలకు తగలడంతో కిందపడ్డాడు. దీందో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం తెలపడంతో హుటాహుటిన ముద్దనూరు 108 సిబ్బంది వాహనంతో సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు సీఐ నగేష్ బాబు పేర్కొన్నారు.



రమణప్ప పార్థవ దేహానికి నివాళులర్పిస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 22 :**
మండల పరిధిలోని శివాజీ నగర్ కాలనీ చెందిన ఆటో డ్రైవర్ రమణప్ప అలియాస్ (అన్నమయ్య) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. స్థానిక భారత్ ఆటో యూనియన్ వారు అన్నమయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో మహమ్మద్ భాషా,కేశవ, ఆది, శివ,శాదిక్ భాషా, చాంద్ భాషా ఉన్నా



పాఠశాలలో తలుపులు పగులగొట్టిన దృశ్యం

## గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్‌లో చోరీ

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 22 :**
మండల పరిధిలోని రాజుపేటలో ఉన్న గ్రీన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. స్కూల్ యాజమాన్యం వివరాలు మేరకు పాఠశాలలోని స్మార్ట్ టీవీ, హోమ్ థియేటర్, పోర్టబుల్ స్పీకర్స్ చోరికి గురైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర్ గాంధీ తెలిపారు. ఆరు నెలల క్రితం స్కూల్లో ఉన్న విలువైన వస్తువులు మరియు ల్యాప్టాప్ చోరీ జరిగిందన్నారు.సీసీ కెమెరాలు ఉన్నప్పటికి కెమెరాల దిశ మార్చి లోనికి చొరబడ్డారు. ఈ ఈ సంఘటనపై స్థానిక ఎస? వెంకట మోహన్ కు సమాచారం అందించారు. పరిసరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## నీచ రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి

*మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు*

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 22 :**
రాష్ట్ర ప్రతిపక్ష వైసిపి పార్టీ నీచ రాజకీయాలు చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెన్నెలిలో ఇరు వర్గాల దళితుల మధ్య కుల , శవ రాజకీయాలు వైసీపీ పార్టీ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా పనిచేస్తుందన్నారు. సల్మాన్ అనే వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని వైసిపి కుట్రలో భాగమే అన్నారు. ఈనెల 28న రాష్ట్ర ఎస్సీ కమిషనర్ పర్యటించి అక్కడ వాస్తవ పరిస్థితులను తెలుసుకొని బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. వైసిపి హయాంలో దళితులపై అనేక దాడులు జరిగాయని పేర్కొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### బాధ్యతగా విధుల నిర్వహణ.. అభివృద్ధి కార్యక్రమాలపై శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు.. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ..

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 22 :**
అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంంలెపి బెంగళూరు రోడ్డు బీటీ కళాశాల మైదానంలో జరిగే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి కలెక్టరేట్లోని పీజీఆర్ హాలులో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై డిఆర్ఓ మధుసూదన్ రావు, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్?ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. బీటీ కళాశాల మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులను, కార్లు, ఆటోలు తదితర వాహనాలను దారి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అత్యవసర చికిత్స, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకొనే విధంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర ఏడి సర్వే భరత్?కుమార్, డ్వామా పీడి వెంకటరత్నం, డీఆర్డీఏ పీడి నాగేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్ఓ లక్ష్మీ నరసయ్య, ఐసీడీఎస్ పీడీ హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, హార్టికల్చర్ ఆఫీసర్ సుభాషిని, హౌసింగ్ పీడీ రమేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి నాగేంద్రరాజు, ఏపీ ఎస్పీడీసీఎల్, జిల్లా అగ్నిమాపక, ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ, జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, సాంఘిక సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఏపీఎస్ఆర్టీసీ, జీఎస్టీ అధికారులు, ఇరిగేషన్ అధికారి, మదనపల్లి తహసీల్దార్, మదనపల్లి మున్సిపల్ అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

# తూర్పు రొంపిదొడ్లలో పశు వైద్య శిబిరం ప్రారంభం

### ఉచితంగా మందులు పంపిణీ .. సీనియర్ నాయకులు లక్ష్మీనరసయ్య.. యువ నాయకులు మార్నేని రామకృష్ణ ..

**ఉదయగిరి/వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 22 :**
వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామ పంచాయతీలో గురువారం నాడు పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూశీడ్ల లక్ష్మీనరసయ్య, యువ నాయకులు మార్నేని రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం పాడి పశువుల పెంపకందారులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పశు వైద్య శిబిరంపై అవగాహన కల్పించారు. అలాగే పశు వైద్య శిబిరం సంబంధించిన కరపత్రం పంపిణీ చేసి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు నేతృత్వంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పర్యవేక్షణలో పశు వైద్య శిబిరాలు ద్వారా పశు వైద్య సిబ్బంది పాడి రైతులకు జీవాల పెంపకం దారులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చికిత్స అందించి ఉచితంగా మందులను స్థానిక నేతల చేతులు మీదగా పంపిణీ చేస్తోందన్నారు. పాడి రైతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని ముఖ్యంగా మినీ గోకులం ద్వారా గేదెలకు,గొర్రెలకు, మేకలకు, కోళ్లకు నూతన షెడ్లు నిర్మాణం కొరకు రాయితీపై అందిస్తోందని అన్నారు. పశుగ్రాసం కొరత లేకుండా ఉండటం కోసం రైతులకు బహు వార్షిక గ్రసాలు రాయితీపై జిరాంజీ పథకం ద్వారా అందిస్తుందని ప్రజలు పాడి రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పశు బీమా పథకం ద్వారా పాడి పశువులకు జీవాలకు బీమా చేయడం ద్వారా అనారోగ్య కారణాల వల్ల వేరే ఏ ఇతర కారణాల వల్ల పాడి పశువులు చనిపోయిన జీవాలు చనిపోయిన ప్రభుత్వం బీమా నగదు చెల్లిస్తుందన్నారు. అందువలన ప్రభుత్వం రాయితీపై అతి తక్కువ రైతు వాటాతో బీమా సౌకర్యం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని పాడి రైతులు జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో నూతన పశు వైద్యశాల ఏర్పాటు చేయాలని ఎన్నికల హామీలో భాగంగా స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన సహకారంతో నూతన పశువైద్యశాల ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం నూతన పశు వైద్యశాల మంజూరుకు పర్యవేక్షిస్తున్నారని ప్రస్తుతం పశు వైద్యశాల ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందని త్వరలోనే ఆర్థిక శాఖలో ఆమోదం పొంది నూతన పశువైద్యశాల ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లంపాటి రామ్మోహనరావు, చల్ల వెంగయ్య, మల్లంపాటి ప్రసాద్, మల్లంపాటి కొండప నాయుడు, పత్రి కోటేశ్వరరావు,వార్డు మెంబర్ వెంకట నారాయణ పాడి రైతులు, జీవాల పెంపకం దారులు పశు వైద్య అధికారులు వెటర్నరీ అసిస్టెంట్ శ్రీరామ్ రమేష్, ఏ హెచ్ ఏ వినోద్, రవికుమార్, అనురాధ, ముజ్మిల్, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతులకు మందులు అందిస్తున్న నాయకులు



రైతులకు మందులు అందిస్తున్న నాయకులు

# విజయవాడలో ఉదయగిరి నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ .. అత్తల వాగు చెరువుపై వినతి పత్రం.. తెలుగుదేశం పార్టీ నేతలు మల్లేశ్వరరావు, సుధాకర్ ..

**ఉదయగిరి/వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 22 :**
విజయవాడలో పున్నమి ఘాట్‌లో బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంధిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు జీవనాధారం కోసం వెళ్ళినటువంటి అన్ని మండలాల నాయకులతో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముందుగా శాసనసభ్యులు కాకర్ల సురేషను శాలువాతో ఘనంగా సత్కరించే పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవాడ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ ఏదుపాటి రామయ్య నేతృత్వంలో ప్రారంభించి అనంతరం పలువురు నాయకులు నియోజకవర్గ సమస్యలు అలాగే పార్టీ బలోపేతంపై సూచనలు సలహాలు అందించారు. పలువురు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై వివరించి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో నా గెలుపుకు కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండలాలు వారీగా గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు మండలం లోని తూర్పు రొంపిదొడ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పరిమి మల్లేశ్వరరావు, కూశీడ్ల సుధాకర్ బుధవారం నాడు రాత్రి విజయవాడలో జరిగినటువంటి ఉదయగిరి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం లో పాల్గొని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు స్వగ్రామంలో ఎన్నో ఏళ్లుగా కార్యరూప దాల్చకుండా ఉన్నటువంటి అత్తల వాగు చెరువు పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు,సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో అత్తల వాగు చెరువు ఏర్పాటు చేయటం ద్వారా తాగునీటికి సాగునీటికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా అత్తల వాగు చెరువు కలగానే మిగిలిందని తెలిపారు. చెరువు ఏర్పాటు చేయటం ద్వారా అనేక గ్రామాలకు తాగునీరు సాగునీరు పాడి రైతులకు జీవాల పెంపకందారులకు దాహార్తిని తీరుస్తుందని అన్నారు. అలాగే మా గ్రామంలోని సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వెల్ఫేర్ డైరెక్టర్ ఏదుపాటి వెంకటరమణి, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు, గండిపాలెం చైర్మన్ వెంకటసుబ్బయ్య, గొడుగులూరి మాలకొండ రాయుడు, మద్దసాని వెంకటేశ్వరరావు, కామేపల్లి వెంకటరత్నం,గిరిజన డైరెక్టర్ ఆవుల అరుణ,చుంచు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



పాత బస్టాండ్ పాయిఖానాను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు.

### తెలుగోడు వార్తకు స్పందన

## పాయిఖానాలకు మరమ్మతులు

*స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు..*

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 22 :**
**ముద్దనూరు** పాత బస్టాండ్ పాయిఖానాతో పొంచి ఉన్న ప్రమాదం.. పెచ్చులూడి పడుతున్న పైకప్పు, ప్రమాదం అంచున పాయిఖానా అన్న శీర్షికతో ఈనాటి తెలుగోడు దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. వెంటనే స్పందించిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు పాత బస్టాండ్ పాయిఖానాను పరిశీలించారు. మరమ్మతులు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు.



పశువులకు వైద్యం చేస్తున్న డాక్టర్లు

## మేజర్ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరం

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 22 :**
స్థానిక మేజర్ పంచాయతీలో పశు వైద్య అధికారులు గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 1560 గొర్రెలు, 176 మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు. అలాగే 26 ఆవులకు, గేదెలకు వైద్యం చేసి, ఎదకురాని పశువులను పరిశీలించారు. అనంతరం గర్భకోశ వ్యాధి సంబంధిత వ్యాధులకు డాక్టర్ వాసా శ్రీనివాస వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ సూరిబాబు, ఏహెచ్ఏలు శివలింగేశ్వర్ రెడ్డి, లిల్లీ గ్రేస్, ధరణి, సుధీర్ కుమార్, నాగయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలపై వైసీపీ దుష్ప్రచారానికి ఖండన

*టీడీపీ నాయకుడు మాదిగాని గురునాథం..*


**విజయవాడ (తెలుగోడు), జనవరి 22 :**
ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సంబంధించిన రాయితీ బకాయిలు, ప్రోత్సాహకాల విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను టీడీపీ నాయకుడు మాదిగాని గురునాథం తీవ్రంగా ఖండించారు. విజయవాడ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2022-23 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై మోపుతూ వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిప?డ్డారు. సీఎం చంద్ర?బాబు నాయ?క?త్వంలో ఎన్డీయే కూట?మి ప్ర?భ?త్వం 2024--25 సంవత్సరానికి సంబంధించి రూ.209.69 కోట్ల రాయితీలను మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో 6,675 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలు, 1,159 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలు లబ్ధి పొందారని చెప్పారు. అదేవిధంగా 2025-26 సంవత్సరానికి రూ.269.90 కోట్ల రాయితీలను మంజూరు చేయడంతో మొత్తం 11,125 మంది ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. తాజాగా రూ.60.21 కోట్లను విడుదల చేయగా, ఇందులో 3,123 మంది ఎస్సీ, 423 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలు లబ్ధి పొందుతున్నారని స్పష్టం చేశారు. సబ్సిడీలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మంగళగిరిలో ఎస్సీ, ఎస్టీ ఎంటర్?ప్రెన్యూర్లు నిరసన కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో, కొంతమంది వైసీపీ నాయకులు బ్లూ మీడియా ద్వారా కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇవ్వడం లేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాదిగాని గురునాథం విమర్శించారు.



ఇదిలా ఉండగా, దావోస్‌లో ప్రపంచ దేశాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పాల్గొని దాదాపు రూ.6 లక్షల 65 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంవోయూలు కుదుర్చుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపాదించిన ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే వైసీపీ ఈ తరహా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన ఆరోపించారు.

## కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ దివాలా

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్య వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ దివాలా తీసిందని హైకోర్టు సంచలన ప్రకటన చేసింది. 2024 జూన్ నుండి తమకు రావాల్సిన గౌరవ వేతనాలు చెల్లించడం లేదంటూ వైఎస్సార్ కడప జిల్లా జడ్పిటిసి,ఎంపీటీసీలు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై పిటిషనర్ల తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు.ఆ సందర్భంగా హైకోర్టు ఎందుకు చెల్లించలేదో ప్రమాణ పత్రం రూపంలో తమ ముందు ఉంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.



హైకోర్టు ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ సీఈవో మెమో దాఖలు చేస్తూ బడ్జెట్ లేని కారణంగా జడ్పిటిసి, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వలేకపోయామని,కొంచెం సమయం ఇస్తే గౌరవ వేతనాలు చెల్లిస్తామన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం,పూర్తి సమాచారంతో ప్రమాణ పత్రం దాఖలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

ఒకవైపు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తూ,మరోవైపు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి విగ్రహాల ఏర్పాటు,ఇంకోవైపు తండ్రీ,కొడుకులు వేల కోట్లు ఖర్చుపెట్టి విదేశ పర్యటనలు,మరోవైపు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు టెన్షన్‌గా జీతాల చెల్లింపులు చేస్తూ, కేవలం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల జీతాలు మాత్రమే చెల్లించక పోవడం స్థానికసంస్థలను, వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ ప్రజా ప్రతినిధులు వైసిపి వారు ఉండడం స్థానిక సంస్థలు చేసుకున్న పాపమా. అలా ఉండడానికి వీలులేదని ప్రజాస్వామికంగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమందిని తన డబ్బుతో కొనేసి మండల, మున్సిపాలిటీ,కార్పొరేషన్లకు అధ్యక్షులుగా దొడ్డిదారిలో తమ వారిని కూర్చోబెట్టు ఉన్నారు కదా, ఎందుకు వేతనాలు చెల్లించడం లేదు. గంప గుత్తగా వైసిపి ప్రజా ప్రతినిధులందరూ తెలుగుదేశంలో చేరిపోతే తప్ప వేతనాలు చెల్లించరేమోనని చర్చించుకుంటున్నారు.

వేతనాలు చెల్లించకపోతే అభివృద్ధి కేంద్రీకరణతో ఆశ్రిత పక్షపాతం తో ఈ ప్రభుత్వం చేస్తున్న దుబారా ఖర్చులను ప్రజలో ప్రచారం చేసి, రాష్ట్రవ్యాప్తంగా మద్దతు కూడగట్టి,ప్రజా పోరాటానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సిద్ధపడాలని అందులకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక అండగా ఉంటుందని పిలుపునిస్తోంది.

**– కేవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక అనంతపురం.**

# రెవెన్యూ మంత్రి పర్యటన విజయవంతం చేయండి

*మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్..*
*దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి..*
*నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప..*







**అమరాపురం (తెలుగోడు), జనవరి 22:** మడకశిరలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, , దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప కోరారు. వారు మాట్లాడుతూ ఈనెల 23న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో నిర్వహించే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు గృహ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు..



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

# తాగునీటి సమస్య తీర్చాలని జాతీయ రహదారిపై నిరసన

**రొళ్ల (తెలుగోడు), జనవరి 22 :** మండలంలోని కొడగార్లగుట్ట గ్రామం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించాలని కోరుతూ గురువారం గ్రామస్థులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం సందర్భంగా జాతీయ రహదారి పై వాహనాలు రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జాతీయ రహదారి పక్కన ఉన్నా బోర్ బావుకు అమర్చిన కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు గత నాలుగు రోజుల క్రితం దొంగలించడడం తో నీటి సమస్య ఏర్పడింది.తాము తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ కేబుల్ వైర్ ని కట్ చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని గ్రామస్థులు మండిపడ్డారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారి పక్కన ఉన్నా బోర్ బావి గేట్ లోని ఇళ్లకే సరిపోతున్నాయని పాత గ్రామంలో తీవ్ర నీటి సమస్య ఉందని పలుమార్లు తెలియజేసిన సమస్య ను తీర్చలేకపోయారని పేర్కొన్నారు. సమాచారం అందుకొన్న ఎస్ ఐ గౌతమి అక్కడికి చేరుకొని గ్రామస్థులకు సర్దిచెప్పి సమస్య ను పరిష్కరించడానికి సంబందించిన అధికారులతో మాట్లాడుతామని తెలపడం తో నిరసన ను విరమించారు. ఈసందర్భంగా కొత్తగా బోర్ బావిని తవ్వించి నీటి సమస్య తీర్చుతామని మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్ తెలిపారు.



అడవిలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహాదేవప్ప

# అడవిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

*ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహదేవప్ప..*

**రొళ్ల (తెలుగోడు), జనవరి 22 :** మండల పరిధిలోని హోట్టేబెట్టా గ్రామంలో గురువారం సాయంత్రం అటవీశాఖ మడకశిర డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ చాప్లనాయక్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహదేవప్ప అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతం ఆనుకొని పలు గ్రామాలు ఉన్నాయని అడివికి నిప్పు,మానవాళికి ముప్పు అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా హోట్టేబెట్టా గ్రామంలో గురువారం రాత్రి అవగాహన కల్పించారు. గ్రామ పరిసరాల్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరిగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే అడవిలో నివసించే వన్యప్రాణులను రక్షించేందుకు ప్రజల ముందుకు రావాలని తెలియజేసారు.అటవీకి నిప్పు పెట్టితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ వాచర్ షౌకత్ బాషా, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ..*
*మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్..*
*జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ ..*
*క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు ..*









**గుడిబండ (తెలుగోడు), జనవరి 22:** మడకశిర పట్టణంలో శుక్రవారం జరిగే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేలు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారని వారి చేతుల మీదుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు ఇతర శాఖల అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# బత్తలపల్లిలో రసవత్తరంగా కబడ్డీ పోటీలు

## సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో బత్తలపల్లి జట్లు విజయం..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 22 :** బత్తలపల్లి మండల కేంద్రంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఇమామ్ ఖాశీం గంధం ఉత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలను హజరత్ హే హిమాం కాశీం ట్రస్ట్ చైర్మన్, నిర్వాహకులు మక్తుం ఖాసీంవలి ఘనంగా నిర్వహించారు. గురువారం సీనియర్స్ విభాగంలో జరిగిన పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 17 జట్లు పాల్గొన్నాయి. పోటీలు హోరాహోరీ గా సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.లీగ్ విధానంలో నిర్వహించిన ఈ పోటీల్లో గంగలకుంట, బత్తలపల్లి పాతవూరు జట్లు ఫైనల్?కు చేరాయి. ఫ్లడ్?లైట్ వెలుతురు లో జరిగిన ఫైనల్?లో బత్తలపల్లి పాతవూరు జట్టు విజేతగా నిలిచింది. గంగలకుంట జట్టు రన్నర్?గా నిలవగా, తాడిపత్రి మస్తాన్ జట్టు మూడో స్థానం, బత్తలపల్లి వాల్మీకి జట్టు నాల్గో స్థానం దక్కించుకున్నాయి.అదేవిధంగా జూనియర్స్ విభాగంలో బత్తలపల్లి, కౌకుంట్ల జట్ల మధ్య జరిగిన ఫైనల్?లో బత్తలపల్లి జట్టు విజయం సాధించింది. కౌకుంట్ల రెండో స్థానం, ధర్మవరం మూడో స్థానం, అనంతపురం నాల్గో స్థానం పొందాయి.ఈ పోటీలను పెద్ద సంఖ్యలో ప్రజలు వీక్షించారు. ఈ పోటీల్లో కోచ్?లు రామయ్య, పృధ్వి, అనిల్ కుమార్, నరసింహులు, సంధ్య, గ్రామ పెద్దలు జక్కంపూడి సత్యనారాయణ, జక్కంపూడి నాగభూషణ, జక్కంపూడి పురుషోత్తం చౌదరి, జక్కంపూడి వెంకటేశ్వర సోదరి, నలజాల తిరుపాలు,మక్తుం ఇస్మాయిల్, మక్తున్ సాబ్, షేక్ బాబావాలి తదితర నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



సీనియర్స్ విభాగంలో విజయం సాధించిన బత్తలపల్లి పాతూరు జట్టుకు ట్రోఫీ అందచేసిన గ్రామ పెద్దలు



జూనియర్స్ విభాగంలో విజయం సాధించిన బత్తలపల్లి ఆర్డిటీ జట్టుకు ట్రోఫీ అందుచేస్తున్న గ్రామ పెద్దలు

# గుడ్డంపల్లి తండాలో పోలీసుల గ్రామ సభ

## చట్టాలపై అవగాహన.. సీఐ శివరాముడు ..

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 22:** ముదిగుబ్బ మండలంలోని గుడ్డంపల్లి తండాలో గురువారం రాత్రి ముదిగుబ్బ యుపిఎస్ సీఐ శివరాముడు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శివరాముడు మాట్లాడుతూ చిన్నచిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా ప్రతి ఒక్కరూ సహనం పాటించాలని సూచించారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ ద్వారా పరిష్కారం పొందాలని తెలిపారు. గ్రామంలో నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ఉపయోగకరమని, వాటివల్ల చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయని వివరించారు. అలాగే ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. లైసెన్స్, వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫేక్ కాల్స్, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్‌కు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని సూచించారు. గ్రామ సభలో స్థానిక ప్రజలు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు పోలీసులతో సహకరించాలని సీఐ శివరాముడు, సిబ్బంది ప్రజలను కోరారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శివరాముడు

# మహిళలకు ఈనారిల పై శిక్షణ తరగతులు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 22:** అమరాపురం వెలుగు కార్యాలయంలో మహిళలకు ఈనారి శిక్షణ తరగతులు హేమ మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సుమ, ఏ.పి.ఎం. ముత్యాలప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. టి. ఓ. టి. లు భాస్కర్, వీరేష్, నాగరాజు గోపాల్ కృష్ణ, జీవనోపాధి,, పోష్టి కాహారం, శ్రీనిధి, ఉన్నతి, బ్యాంక్ లింకేజ్ , ప్రతి సభ్యురాలు చర వాణి ద్వారా మన డబ్బులు మన లెక్కలు అనే వ్యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. వీటిపైశిక్షణ ఇచ్చారు. జెండర్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీ.సీ.లు నాగరాజు, గోపాలకృష్ణ, టి.ఓ.టి.లు భాస్కర్, వీరేష్ నాగరాజు, గోపాల్, అకౌంటెంట్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఈనారీ శిక్షణకు హాజరైన మహిళలు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

# పాఠశాలల్లో ప్రయోగశాలల పరిశీలన

## ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు..

**అగళి (తెలుగోడు), జనవరి 22:** మండల కేంద్రంలోని కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్‌లోని పాల్ ప్రయోగశాలలను ఎంఇఓ -2 చంద్ర శేఖర్ నాయుడు గురువారంపరిశీలించారు. 52 విషయాలను ఆన్లైన్ ద్వారా పంపించారు ప్రతి స్కూల్‌కు 30 టాబ్స్, హెడ్ సెట్స్ ప్రభుత్వం సరఫరా చేశారు ప్రతి రోజు 3 సబ్జెక్టు లు ఆన్ లైన్ లెసన్స్ వింటారు.ఈ తనిఖీ లో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాగరత్నమ్మ, సబ్జెక్ట్ టీచర్లు పాల్గొన్నారు



కేజీబీవీలోని ప్రయోగశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు



మోడల్ స్కూల్‌లోప్రయోగశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు


# నేటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## మండల టిడిపి నాయకులు..

**అగళి (తెలుగోడు), జనవరి 22:** నేడు చేపట్టనున్న ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. మడకశిర శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గురువారం ఆగలి మండలం నందు జడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ రేణుక కామరాజు,మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో యువనేత తెలుగుదేశం పార్టీ ఆశా కిరణం శ్రీ నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పదివేల పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ చేపట్టనున్న కార్యక్రమం గురించి మండలంలో ఉన్న ఉపాధి హామీ సిబ్బంది,డి ఆర్ డి ఏ వెలుగు యానిమేటర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ , మాజీ ఎమ్మెల్సీ పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులకు విషయం తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు



ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడుతున్న మండల టిడిపి నాయకులు



శ్రీ లక్ష్మీనరసింహస్వామి

# 25న రథసప్తమి వేడుకలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 22:** మండల సరిహద్దు ప్రాంతంలో గల పావగడ నియోజకవర్గం నిడుగల్లు కొండపై వెలసిన శ్రీ క్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ఈనెల 25న రథసప్తమి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు భక్తులకు అన్నదానం , శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ వారిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు శ్రీహరిష్ భట్టాచార్యులు తెలిపారు. రథసప్తమి సందర్భంగా బెంగళూరు ఇస్కాన్ టెంపుల్ వారిచే దైవదర్శనం పుణ్య క్షేత్రాన్ని సందర్శించునున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పశువైద్య బీమాను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

*వెటర్నరీ ఎడి అమర్ ..*

**రొళ్ల (తెలుగోడు), జనవరి 22 :** పాడిపశువులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశు వైద్య బీమా సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ ఎడి అమర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పశువులకు 30,000 వేలకు 85 శాతం రాయితీ తో 15శాతం రైతు వాటాగా 298 రూపాయలు చెల్లించాలని తెలిపారు. బీమా 3 సంవత్సరాలు వర్తిస్తుందన్నారు. ఒక కుటుంబంలో పది పశు వులు వరకు బీమా వర్తిస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నా పాడిరైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు. బీమా చేయించుకొన్న రైతులు పశువులకు వేసిన చెవిపోగు పోగొట్టుకుని పోయినట్లయితే పశు సంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించి చెవిపోగు వేయించుకోవాలన్నారు. ఈనెల 30 వరకు పశువైద్య బీమా చేయించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేష్ సిబ్బంది ఉన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో హిందూ జంటలకు ఉచిత సామూహిక వివాహాలు

*ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..*

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 22 :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒకేరోజు హిందూ జంటలకు సామూహిక వివాహాలు నిర్వహిస్తే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి టిటిడి ఉన్నతాధికారులను ప్రత్యేకంగా కోరారు. మహిళా శిశు సంక్షేమం వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ పథకాల అమలపై తిరుపతిలో రెండు రోజులుగా జరుగుతున్న శాసనసభ మహిళా ప్రజా ప్రతినిధుల బృందం గురువారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం టిటిడి పాలకమండలి భవన్ లో టిటిడి ప్రధాన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతన ఈ మహిళా శాసన సభ్యుల కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించాలని ప్రత్యేకంగా కోరారు. అంతేకాకుండా టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణమస్తు కళ్యాణ వేదిక అనే పేరు తో ఒకేరోజు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల నేతృత్వంలో ఈ ఉచిత వివాహాలు నిర్వహిస్తే పెద్ద ఎత్తున పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని సూచించారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచనపై మిగతా మహిళా ఎమ్మెల్యేలు ఆమోదం తెలుపుతూ ఇలాంటి ఉచిత వివాహాలు తిరుమ లే తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తే పేద వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని మిగతా మహిళా శాసన సభ్యుల కమిటీ ఈ సందర్భంగా టీటీడీ అధికారులకు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ ఉచిత సామూహిక వివాహాలకు టీటీడీ తరపున హిందూ జంటలకు నూతన వస్త్రాలు తాళిబొట్లు, వివాహ సామాగ్రి కూడా అందించినట్లు అయితే ఆ పేదకుటుంబాలకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పాలకవర్గ సభ్యుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అమలు చేసేలా చూస్తామని టిటిడి అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

### పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి

పుట్టపర్తి నియోజకవర్గంలోని వైష్ణవ కాలంనాటి దేవాలయాలైన కొత్తచెరువు మండలం మీర్జాపురం పంచాయతీలోని పాతదేవరపల్లిలో ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించి వాటి పరిరక్షణకు టిటిడి ఆధ్వర్యంలో నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కు రాతపూర్వకంగా తన లేఖను అందజేశారు.


అదేవిధంగా విష్ణువర్ధన రాజు 1 కాలంనాటి కాలంలో నిర్మించిన పురాతన బుక్కపట్నం చెరువు దగ్గర ఉన్న వరగిరి వెంకటరమణ స్వామి ఆలయం పునః నిర్మాణం తో పాటు పరిరక్షణ ,పునరుద్ధరణ చేపట్టే విధంగా టిటిడి తరపున నిధులు మంజూరు చేయాలని కోరారు. అంతేగాకుండా విష్ణువర్ధన రాజుల కాలంలో బుక్కపట్నం పట్టణంలో నిర్మించిన పురాతనమైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని టిటిడి నిధులతో పునర్నిర్మాణం పునరుద్ధరణ పరిరక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. కొత్తచెరువు మండలం మీర్జాపురం పంచాయతీలోని పాత దేవరపల్లిలో హోయసల సామ్రాజ్యంలో 10వ శతాబ్దం బి14 వ శతాబ్దం నాటి విజయనగర రాజుల కాలంలో నిర్మించిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం పరిరక్షణ పునారుద్ధరణతో పాటు మిగతా ఆలయాలలో ధూప దీపాల నైవేద్యం నిర్వహించే పూజారులకు ప్రతినెల గౌరవ వేతనం ధూప దీపాల నిధులను మంజూరు చేయాలని పల్లె సింధూర రెడ్డి టీటీడీ ఈవోను ప్రత్యేకంగా కోరుతూ అందుకు సంబంధించిన తన లేఖను టీటీడీకి అందజేశారు.

# ఇక రెగ్యులర్ ధరలకే మనశంకర్ వరప్రసాద్

చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన మూవీగానూ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఈ మూవీ రూ.300కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది.ఇన్ని రోజులు తెలుగు రాష్ట్రాల్లో పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉండగా, ఇకనుంచి రెగ్యులర్ ధరకే టికెట్లు లభించనున్నాయి. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ మూవీకి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచుకునేందుకు పది రోజులు అనుమతి ఇచ్చాయి. ఇప్పుడు ఆ గడువు ముగియడంతో సాధారణ ధరకే టికెట్లు లభించనున్నాయి. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో అలరిస్తున్న మూవీ నేటినుంచి మరింత ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందని చిత్ర వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చిరంజీవి నటన, అనిల్ రావిపూడి టేకింగ్, భీమ్స్ మ్యూజిక్, చివరిలో వెంకటేశ్ మెరుపులు సినిమాను విజయపథంలో నడిపాయి. మరోవైపు ఈ మూవీ ఓవర్సీస్‌లోనూ అదరగొడుతోంది. ఇప్పటివరకూ 4.2 మిలియన్ డాలర్లు వసూలు చేసి 5 మిలియన్ క్లబ్ వైపు పరుగులు తీస్తోంది. చిరంజీవి సినీ ప్రయాణంలో అతిపెద్ద విజయంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' నిలవడంపై పవన్ కల్యాణ్‌కు చెందిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, చిరు బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. 'మెగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సందర్భంగా చిరంజీవి గారికి, అలాగే చిత్ర యూనిట్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చిరు అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో విజయవంతమైన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. చిరంజీవి, వెంకటేశ్ ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. భీమ్స్ సిసిరోలియో అద్భుత సంగీతం, ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యే చిత్రాన్ని అందించిన నిర్మాతలు సాహు గారపాటి, సుష్మితకు ప్రత్యేక అభినందనలు అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పేర్కొంది.



# చిరు మూవీలో కృతిశెట్టి



'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.

# బోర్డర్-2 విడుదలకు గల్ఫ్ దేశాలు నిరాకరణ ?

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.




# 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల



మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ జనవరి 26న, అంటే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది.ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ÷ట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయొలెంట్ లుక్‌లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.

# హిందీలో సక్రాంతికి వస్తున్నాంలో రాశీఖిన్నా



దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పుడప్పుడూ అవకాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక్ చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.